RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 292 | శుక్రవారం, ఏప్రిల్ 03 2026 | ఎడిటర్ : బత్తు లక్ష్మీనారాయణ. | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

### - సభల్లో సీఎం రేవంత్ సందేశం విడుదల



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా రాష్ట్రమంతటా గ్రామ సభలు జరుగుతు న్నాయి .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సందేశం అందించారు. గ్రామ సభల్లో అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపిస్తారు. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల మూడునెలలు పూర్తయ్యింది. ఆర్థిక సవాళ్లను అధిగమిస్తూ, గత పాలకుల తప్పిదాలను సరిచేస్తూ... సంక్షేమం, అభివృద్ధి విషయంలో రాజీపడకుండా మన ప్రభుత్వం పని చేస్తోంది. మేం పాలకులం కాదు... సేవకులం అన్న భావనతో ప్రజల ఆకాంక్షలు, అవసరాలే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నాం. ప్రతి నిర్ణయంలో ప్రజల మేలు, సామాజిక బాధ్యత, రాష్ట్ర భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుంటున్నాం. ఉప ఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో వరుస విజయాలతో ప్రజా పాలనకు మీ ఆమోదం, మద్దతు ప్రకటించారు. మీరు ఇచ్చిన ఈ ఫలితాలు మా బాధ్యతను మరింత పెంచాయి. ప్రభుత్వ పథకాలు అంటే కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తేవాలన్నది మా సంకల్పం. ఆ ఉద్దేశంతోనే 'ప్రజాపాలన- ప్రగతిప్రణాళిక' పేరుతో కార్యక్రమాన్ని ప్రారంభించాం. మార్చి 6 నుండి 99 రోజుల పాటు, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, అన్ని శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఒక ఉద్యమంలా సాగాలి. ఊరు వాడ సమస్యల పరిష్కారమే పరమావధిగా ప్రతి అధికారి పని చేయాలి. వేగంగా ఫైళ్ల క్లియరెన్స్, ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత, నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. మహాలక్ష్మి... ఉచిత బస్సుసౌకర్యం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, మహిళా సాధికారత వంటి పథకాలు మిగతా2లో...

## కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

- కెసిఆర్ ఇష్టానుసారం కాళేశ్వరం నిర్మాణం
- ఎటిఎంలా ప్రాజెక్ట్ను వాడుకున్న కెసిఆర్
- ఐదు మండలాలపై ఆనాడు నోరు మెదపని కెసిఆర్
- అవినీతిపై కెసిఆర్‌ను జైలుకు పంపుతామన్న కాంగ్రెస్
- రాజ్యసభలో సురేశ్ రెడ్డి వ్యాఖ్యలపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** రాజ్యసభలో అమరావతి బిల్లుపై చర్చ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాలేశ్వరం ప్రాజెక్ట్ కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంలా మారిందన్నారు. కాలేశ్వరం మేడిగడ్డ ప్రాజెక్ట్ పిల్లర్లు కుంగాయన్నారు. కాలేశ్వరం వల్ల ఉగయోగం లేదని నివేదికలు చెప్పాయని తెలిపారు. కాళేశ్వరం ప్రజల డబ్బుతో కట్టారా? లేక కేసీఆర్ సొంత డబ్బుతో మిగతా2లో...



## యుద్ధాన్ని ఆపేది లేదు.. అమెరికాకు అవమానం తప్పదు.. తేల్చిచెప్పిన ఇరాన్

**అమెరికా,ఏప్రిల్ 02 :** అమెరికా, ఇజ్రాయెల్‌లకు ఇరాన్ భారీ హెచ్చరిక జారీ చేసింది. ఎట్టి పరిస్థితుల్లో యుద్ధాన్ని ఆపేది లేదని స్పష్టం చేసింది. అమెరికా బెదిరింపులకు లొంగబోమని తెలిపింది. యుద్ధం ముగింపుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రకరకాల ప్రకటనలు చేస్తున్న వేళ ఇరాన్ చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. ఈ మేరకు ఇండియాలోని ఇరాన్ ఎంబసీ తన సోషల్

మిగతా2లో...

## కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

### - పార్టీ శ్రేణులకు హరీష్ రావు పిలుపు




**సంగారెడ్డి,ఏప్రిల్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను సోషల్ మీడియా వేదికగా ఎండగట్టాలి అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజ కవర్గం బొల్లారంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ ఆరిఫ్ తో పాటు మరో 25 మంది సభ్యులు బీఆర్ఎస్ సీని యర్ నాయకులు బాలరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరార. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ..ప్రస్తుత రాజకీ యాల్లో ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలంటే సోష ల్ మీడియాలో అత్యంత చురుకుగా మిగతా2లో...

## అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

### - ప్రధాని మోడీని కలిసి లోకేశ్ కృతజ్ఞతలు



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** అమరావతికి చట్టబద్ధత బిల్లుకు బుధవారం లోక్‌సభ ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ బిల్లుకు లోక్‌సభలో ఏకగ్రీవ ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. గురువారం బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారు.

మిగతా2లో...

## చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

- అయిన వారి కోసం..కార్మికుల పొట్ట కొడతారా?
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కవిత



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు. ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం మిగతా2లో...

## భూభారతి పోర్టల్ ఆవిష్కరణ

### - అక్రమాలకు ఇక చెక్ : పొంగులేటి



**రంగారెడ్డి,ఏప్రిల్ 02 (పిసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేసి చూపిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పునరుద్ఘాటించారు. భూ క్రయవిక్రయాల్లో అక్రమాలకు చెక్ పెట్టేందుకు రూపొందించిన 'సమీకృత భూభారతి' పోర్టల్‌ను రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలం విఠాయిపల్లిలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రభుత్వమిది అని అన్నారు. ఈ నెలాఖరులో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక జరుగుతుందని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతరం కొనసాగుతుందని చెప్పారు.

## నా... మాట!

రాష్ట్రంలో మైనర్ బాలికలపై లైంగిక దాడులు పెరిగిపోతున్నాయ్..
పట్టుమని పదహారు ఏండ్లు నిండని ఆడపిల్లలపై,
అత్యాచారాలు మీతిమిరిపోతున్నాయి..
పాఠాలు నేర్పే పంతుళ్ళే,విద్యార్థినులపై అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు..
అనాథ పిల్లలని చూడకుండా, కామావాంఛ తీర్చుకుంటున్నారు..
ఉపాధ్యాయులకు ఉన్నా పేరు,ప్రతిష్టలను,దిగజార్చుకుంటున్నారు..
టీచర్లపై ఉన్నా గౌరవ మర్యాదలు తల దించుకునేలా చేస్తున్నాయి..
సమాజంలో మానవ విలువలు నశించిపోతున్నాయి..
చట్టాలు నత్తనడకన కొనసాగుతున్నాయి..
న్యాయం సామాన్యులకు గాయం చేస్తుంది..
సంఘటన జరిగిన వెంటనే శిక్షించే చట్టాలు అమలవ్వాలి..
నేరస్థులను నడిబజారులో ఉరితీయాలి..
ఆడపిల్లలవైపు చూడాలన్న,అమ్మాయిలపై చెయ్యి వేయాలన్న గుండెల్లో రైళ్ళు
పరిగెత్తాలి.. అలాంటి రక్షణ చట్టాలు నా దేశంలో అమలవ్వాలి,
అప్పుడే ఆడది అర్థరాత్రి తీరిగే స్వాతంత్రం వస్తుంది..

పెద్దపల్లి రాజన్న...: 9848174314

## కమిషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

### - ఎక్స్ వేదికగా ప్రభుత్వ తీరుపై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపె నీయా..? అని మండిపడ్డారు. మిగతా2లో...

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# అమరావతి చట్టబద్ధత బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**● వైసీపీ వాకౌట్ ● చర్చలో 11 పార్టీలు..18 మంది సభ్యులు**



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 02 :** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు రాజ్యసభ ఆమోదం తెలిపింది. దీంతో ఈ బిల్లుకు పార్లమెంట్ ఉభయ సభల ఆమోదముద్ర ప్రక్రియ ముగిసింది. ఈ బిల్లును కేంద్రం రాష్ట్రపతికి పంప నుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సం తకం చేసిన తరువాత గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుం ది. గురువారం రాజ్యసభలో కేంద్ర హోం శాఖ సహా య మంత్రి నిత్యానంద రారు బిల్లును ప్రవే శపెట్ట నున్నారు.రాజ్యసభ చైర్మెన్ సీపీ రాధాకృష్ణన్ బిల్లుపై చర్చకు అనుమతి ఇచ్చారు. అమ రావతి చట్టబద్ధత బిల్లుపై జరిగిన చర్చలో 11 పార్టీలు నుంచి 18 మంది సభ్యులు పాల్గొన్నారు. అయితే వైసీపీ రాజ్యసభలో కూడా బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేసింది.

# కాళేశ్వరం పేరుతో ప్రజాధనం లూటీ

(మొదటి పేజీ తరువాయి)

కట్టారా అంటూ ప్రశ్నించారు. రూ.లక్ష కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీశారు. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల నుంచి నిధులు తీసుకొని కాళేశ్వరం నిర్మించారని కేంద్ర మంత్రి తెలిపారు. భద్రాచలంలో ఉన్న గ్రామాలు ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చారని... అప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని అడిగారు. ఎన్నికల ముందు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరిపి కేసీఆర్‌ను జైలుకు పంపిస్తామని కాంగ్రెస్ చెప్పిందని.. మాజీ సీఎంపై ఎందుకు విచారణ జరపలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నిలదీశారు. ఈ క్రమంలో కాళేశ్వరం అంశంపై రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీ సురేశ్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలపై సురేశ్‌రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అయితే, సురేశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. మేడిగడ్డ పనికిరాకుండా పోవడానికి బీఆర్ఎస్ కారణమని, ఇదే విషయాన్ని నిపుణుల కమిటీ కూడా చెప్పిందన్నారు.కాళేశ్వరాన్ని కేసీఆర్ కుటుంబం ఓ ఏటీఎంలా వాడుకుంది. ఇంజినీర్లను కూడా అడగకుండా కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. రూ.లక్షకోట్ల ప్రజాధనాన్ని కేసీఆర్ ఇష్టమొచ్చినట్లు ఖర్చు చేశారు. కేసీఆర్‌ను జైల్లో పెడతానన్న సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు ఏం చేశారు. ఆనాడు 7 మండలాల విలీనానికి కేసీఆర్ ఒప్పుకున్నారు. విలీనం తర్వాత కూడా సోనియాగాంధీ ఇంటికి ఆయన వెళ్లారని కిషన్‌రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్ మోసాలను సోషల్ మీడియాతో ఎండగట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజా సమస్యలను వెలుగులోకి తేవడంలో సోషల్ మీడియానే నేడు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా రాష్ట్ర యువతను తీవ్రంగా దగా చేసింది. ఎన్నికలకు ముందు అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక నిలువునా ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ లేదు, కొత్తగా ఉద్యోగాల కల్పన లేదు. వారు చెప్పిన రెండు లక్షల ఉద్యోగాల హామీ పూర్తిగా బోగస్ అని తేలిపోయింది. యువతతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం వంచించిందని మండిపడ్డారు. అవ్వాతాతలకు పెన్షన్లు పెంచకుండా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వకుండా, రైతన్నలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా ప్రతి వర్గాన్ని దారుణంగా మోసం చేసింది. ఈ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే మీలాంటి యువత ముందుకొచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలి. కాంగ్రెస్ చేస్తున్న ప్రతి మోసాన్ని సోషల్ మీడియా వేదికగా సామాన్య ప్రజలందరికీ తెలిసేలా చేయాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో పటాన్‌చెరు పార్టీ ఇన్‌ఛార్జి ఆదర్శ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 24 నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

**అధికారికంగా ప్రభుత్వం ఉత్తర్వులు**

**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ఈ నెలాఖరు నుంచి స్కూళ్లకు సెలవులు ప్రారంభం కానున్నాయి. నెలాఖరులోగా సిలబస్ పూర్తి చేసి, పరీక్షలు నిర్వహించాలని విద్యాశాఖ ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ఎండలు దంచికొడుతున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చే వార్త చెప్పింది. వేసవి సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా ఖరారు చేసింది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని స్కూళ్లకు సెలవులను అధికారులు ముందుగానే ప్రకటించారు. విద్యాశాఖ తాజా ప్రకటన ప్రకారం.. తెలంగాణలోని స్కూళ్లకు ఈ ఏడాది ఏకంగా 48 రోజుల పాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 24వ తేదీ నుంచి జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు అమల్లో ఉంటాయి. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలలకు ఈ నిబంధన వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం జూన్ 12న తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. సెలవులు ప్రారంభమయ్యే లోపు సిలబస్ పూర్తి అయ్యేలా చూడాలని ప్రభుత్వం పాఠశాలల యాజమాన్యాలకు సూచించింది. అవసరమైతే విద్యాపరంగా ఎలాంటి



అంతరాయం లేకుండా వారానికి ఒకసారి అదనపు తరగతులు నిర్వహించవచ్చని తెలిపింది.

# సమస్యలు తెలుసుకోవడమే గ్రామసభల లక్ష్యం

**2047 విజన్‌తో రాష్ట్రాన్ని ముందుకెళుతున్న సిఎం**

**తుమ్మలూరు గ్రామసభలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి**

**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గ్రామసభలు విజయవంతంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు రంగారెడ్డి జిల్లా మాహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది ముఖ్యమంత్రి ఉద్దేశమన్నారు. మనమందరం ఈ ప్రగతి పాలనలో భాగస్వాములం కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే




గ్రామసభ ముఖ్య ఉద్దేశం అని సి.ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రంలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలతో పాటు, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అన్ని హాస్టళ్లు, స్కూళ్లలో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచడం ద్వారా పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని ఆయన అన్నారు. మహిళా సాధి కారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ సభల ముఖ్య ఉద్దేశమని సి.ఎస్ అన్నారు. కళ్యాణ్ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

# యుద్ధాన్ని ఆపేది లేదు.. అమెరికాకు అవమానం తప్పదు.. తేల్చిచెప్పిన ఇరాన్

(మొదటి పేజీ తరువాయి)

మీడియా వేదికగా ఈ ప్రకటన చేసింది."మేం అమెరికా బాంబుల కారణంగా రాతియుగంలోకి వెళ్లడం లేదు. మాకు 7,000 ఏళ్ల నాగరిక చరిత్ర ఉంది. చరిత్రకు ఈ విషయం తెలుసు. అమాయకులైన పిల్లల్ని చంపి, అమానవీయ నేరాలు చేస్తున్న మీరు రాతియుగాన్ని ఆధునిక ప్రపంచంలోకి తెచ్చారు అనేది స్పష్టం" అని తన ట్వీట్‌లో పేర్కొంది. ఇరాన్‌తో యుద్ధంపై బుధవారం రాత్రి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. తాము ఇరాన్‌పై చేస్తున్న యుద్ధం కారణంగా ఆ దేశం రాతియుగంలోకి వెళ్తుందన్నారు. ఇరాన్ సైన్యం, నేవీ పూర్తిగా బలహీనపడిపోయాయని చెప్పారు. యుద్ధాన్ని రెండు, మూడు వారాల్లో ముగిస్తామన్నారు. అయితే, ఇరాన్ మిలిటరీ మాత్రం ట్రంప్ ప్రకటనకు ధీటుగా స్పందించింది. అమెరికాకు తీవ్ర అవమానం జరిగే వరకు యుద్ధాన్ని వదలేది లేదని, అమెరికా పశ్చాత్తాప పడి, లొంగిపోయే వరకు తమ దాడులు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఇరాన్ మిలిటరీకి నష్టం జరిగిందన్న అమెరికా ఆరోపణల్ని కూడా ఆ దేశం ఖండించింది. అమెరికా తమను తక్కువగా అంచనా వేసిందని అభిప్రాయపడింది. ఇరాన్ సైనిక ప్రతినిధి ఒకరు ఈ వ్యాఖ్యలు చేశారు. తమ దేశం దగ్గరున్న సైనిక శక్తి, మిస్సైళ్ల తయారీ గురించి అమెరికా ఇంటెలిజెన్స్‌కు సరిగ్గా తెలియదన్నారు. లాంగ్ రేంజ్ అటాక్ మిస్సైల్స్ డ్రోన్లు, ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్, స్పెషలైజ్డ్ ఎక్విప్‌మెంట్ వంటివి తమ దేశం దగ్గరున్నాయని ఇరాన్ ప్రతినిధి మీడియాతో తెలిపారు.

# అమరావతికి చట్టబద్ధతకు థాంక్స్

(మొదటి పేజీ తరువాయి)

హోంశాఖ సహాయమంత్రి నిత్యానందరాయ్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో అమరావతికి చట్టబద్ధత బిల్లును లోక్‌సభ ఆమోదించిన నేపథ్యంలో మంత్రి నారా లోకేశ్ భారత ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. ఐదుకోట్ల మంది ప్రజల ఆకాంక్ష అయిన అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు పూర్తి మెజార్టీతో లోక్‌సభలో ఆమోదం లభించడానికి కృషి చేసిన ప్రధాని మోదీకి లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఉదయం పార్లమెంట్ హాలులో మంత్రి లోకేశ్ ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. దేశంలో ఉన్న అన్ని పార్టీలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు నిలిపి అమరావతికి చట్టబద్ధత కల్పించిన ప్రధాని మోదీకి ఆంధప్రదేశ్ ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు.లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందిన వెంటనే మంత్రి నారా లోకేశ్ ఆగమేఘాలపై ఢిల్లీ వెళ్లారు. కూటమి పార్టీ ఎంపీలను అభినందించారు. ఉదయం ప్రధానమంత్రి మోదీని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి చూపిన నిబద్ధతను మంత్రి లోకేశ్ ప్రశంసించారు.

# రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి)

అర్హులకు చేరేలా ఈ కార్యక్రమం జరగాలి. తెలంగాణ రైజింగ్ 2047' విజన్ తో ఆర్థికంగానే కాక, అన్నీ రంగాల్లో తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలపాలన్నది మన సంకల్పం. ఈ సంకల్పంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి. క్యూర్,ప్యూర్, రేర్‌గా రాష్ట్రాన్ని వర్గీకరించుకున్నాం. వాటి పరిధిలో సేవా, తయారీ, వ్యవసాయ రంగాల్లో ప్రపంచానికి ఆదర్శంగా మనం ఎదగాలి. 99 రోజుల కార్యాచరణ ఒక సాధారణ కార్యక్రమం కాదు.. ఒక దీక్ష. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఒక్కటై... దేశానికి, ప్రపంచానికి ఆదర్శంగా ఎదగాలి. ఇదే నా కల. ఆ కలను సాకారం చేయడంలో ప్రతి తెలంగాణ బిడ్డ భాగస్వామి కావాలి. మీ అందరి సహకారాన్ని కోరుకుంటూ మీ రేవంత్ రెడ్డి అన్న సందేశాన్ని విడుదల చేశారు.

# చేనేత ఆర్డర్ల రద్దుతో కార్మికులపై కక్ష

(మొదటి పేజీ తరువాయి)

చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.÷స్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.


# కమీషన్ల కోసమే టెస్కోకు ఆర్డర్లు రద్దు

(మొదటి పేజీ తరువాయి)

రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు.

కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమీషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

# రాష్ట్రప్రజలకు కెసిఆర్ హనుమత్ జయంతి శుభాకాక్షలు



**హైదరాబాద్,ఏప్రిల్ 02 :** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ సీతారామచంద్రమూర్తి భక్తుడుగా, బలం, జ్ఞానం, వాక్చాతుర్యం అన్నీకలిసి, అరుదైన వ్యక్తిత్వం కలిగిన జ్ఞానిగా, హిందూ పురాణాలు హనుమంతుడిని కీర్తిస్తాయని కేసీఆర్ తెలిపారు. సంత్ తులసీదాస్ తన రామచరిత మానస్‌లో చెప్పినట్టు అంజనీ సుతుడు జ్ఞానినాం అగ్రగణ్యం., అంటే జ్ఞానుల్లో అత్యున్నతుడు..అని కేసీఆర్ పేర్కొన్నారు. వాల్మీకి రామాయణంలో శ్రీరాముడు అన్నట్టు 'న వాక్యదోషం నచ అపశబ్దం'..అంటే., ఎటువంటి దోషాలు లేని భాషతో, ఉచ్చారణతో, వ్యాకరణం మీద పట్టుతో వాక్ శుద్ధితో ప్రసంగించే గొప్ప వక్త హనుమంతుడు అని కేసీఆర్ కొనియాడారు. ధర్మరక్షణ కోసం, తాను నమ్మిన శ్రీ రామునికి తన శక్తినంతా ధారపోసి, ఎటువంటి ప్రతి ఫలాపేక్ష లేకుండా, ప్రజా సంక్షేమం కోసం నాయకత్వాన్ని తన భుజాలమీద మోసిన బలశాలి, వినయానికి ,విజయానికి మార్గదర్శి, మృదుస్వభావి శ్రీ ఆంజనేయ స్వామి అని కేసీఆర్ కొనియాడారు. జ్ఞానం వాక్చాతుర్యం బలం భక్తి వినయం అన్నీ కలెగలిసిన సంపూర్ణ వ్యక్తిత్వం హనుమంతుడికే సాధ్యం అన్నారు. వారి ఆచరణ ఎల్లకాలం ఆదర్శనీయమని, నేటి యువతరానికి ఆచరణీయమని కేసీఆర్ తెలిపారు. ఆదర్శవంతమైన ఆలోచనలతో, దూరదృష్టితో, తమ జీవితాలను తీర్చిదిద్దుకునే శక్తిని హనుమంతుడు రాష్ట్ర ప్రజలకు అందించాలని, ప్రగతి తిరిగి పుంజుకుని రాష్ట్రం సుభిక్షంగా ఉండేలా చూడాలని కేసీఆర్ ప్రార్థించారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరు

**- ఆధ్యాత్మిక వేడుకల్లో ముందుండే నాయకుడు, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 2:-**అబ్దులపూర్ మెట్ మండల పరిధిలోని గుంతపల్లి, పసుమాముల గ్రామాల్లో బుధవారం రోజున నిర్వహించిన శ్రీ సీతారాముల వారి దివ్య కల్యాణ మహోత్సవం విశేషంగా జరిగింది. ఈ పవిత్ర వేడుకల్లో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి కూడా పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజల సుఖశాంతులు, ఆరోగ్యం మరియు ప్రాంత అభివృద్ధి కోసం దేవుని ఆశీస్సులు కోరుకున్నారు.

ప్రజలతో ఎప్పటికప్పుడు కలిసిమెలిసి ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసే నాయకుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే రంగారెడ్డి, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటూ తన ప్రత్యేకతను మరోసారి చాటుకున్నారు.

“శ్రీ సీతారాముల వారి అనుగ్రహంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మరింత పురోగతిని సాధించాలని కోరుకుంటున్నాను” అని ఎమ్మెల్యే అభిలాష వ్యక్తం చేశారు.

## ఇ ఎం టి డే సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్ :**ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ రోజును (108) పురస్కరించుకొని ఈరోజు ఎల్బీనగర్ ఈ ఎం టి ఆఫీసులో కేక్ కటింగ్ కార్యక్రమం సిబ్బంది సమక్షంలోఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జాన్ షాహిద్ పాల్గొని ఈఎంటి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ సిబ్బందికి సూచనలు సలహా లిస్తూ సిబ్బంది అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమంలో ఈఎం సి రాజబాబు పాల్గొని మాట్లాడుతూ సిబ్బంది అందరూ సమయ స్ఫూర్తితో విధులు నిర్వహిస్తూ వ్యవస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో సిబ్బంది అందరూ ఆనందోత్సవాలలో మునిగితేరుతూ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ ,హయత్ నగర్, సరూర్నగర్ పైలెట్లు సురేష్, సత్యం, జాను పాషా, సురేష్, మోహన్ రెడ్డి, నరసింహ, సురేష్ తదితరులు పాల్గొన్నారు


## ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికలకు జర్నలిస్టుల ప్రవేశం కల్పించాలి

**- చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో మీడియా అనుమతి ఇవ్వాలి,టీయూడబ్ల్యూజే వినతి**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 2:-**ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్న చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా మీడియాకు అనుమతి కల్పించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టీయూడబ్ల్యూజే (ఎ-143)కు చెందిన జిల్లా, నియోజకవర్గ నాయకులు మున్సిపల్ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలంటే మీడియా ప్రతినిధులకు ప్రవేశం ఇవ్వడం అవసరమని వారు పేర్కొన్నారు. ప్రజలకు సరైన సమాచారం చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, అందువల్ల ఎన్నికల సమయంలో జర్నలిస్టుల హాజరు ఉండటం ప్రజాస్వామ్యానికి మేలు చేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు చెరుకూరి మహేందర్, నియోజకవర్గ అధ్యక్షుడు సూరమోని సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు వరికుప్పల అశోక్‌తో పాటు నాయకులు మహేష్ చారి, భూచక్రం గౌడ్, మహేందర్ గౌడ్, యాదగిరి మరియు సీనియర్ జర్నలిస్టులు వెంకటేష్, క్రాంతి, అంజి తదితరులు పాల్గొన్నారు.మున్సిపల్ అధికారులు ఈ వినతిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

## అంబులెన్స్ సిబ్బందితో, జాన్ సాహెబ్, రాజబాబు



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ , కందుకూరు :** కందుకూరు మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ఏంటీ డే ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ సందర్భంగా కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 108 అంబులెన్స్ రంగారెడ్డి జిల్లా నిర్వాహణాధికారులు ప్రోగ్రామ్ మేనేజర్ ఎస్.కె జాన్ సాహెబ్, రాజబాబు ఏంటీ డే సందర్భంగా అందుబాటులో ఉన్న సిబ్బందితో కేక్ కట్ చేపిచ్చి కేక్ తినిపించడం జరిగింది, ఈ సందర్భంగా అంబులెన్స్ అధికారులు మాట్లాడుతూ అత్యవసర సమయంలో అంబులెన్స్ ఎమర్జెన్సీ టెక్నీషియం సేవలు ఎంతో విలువైన అని అభినందించడం జరిగింది , సిబ్బందితో వారు ఉద్యోగ అనుభవంలో ఉన్న అత్యవసర సేవలో గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో సురేందర్, సత్యం, భూపతి, జానీ భాష, రాజు, రాజశేఖర్, మహేష్, రాఘవేందర్, సురేష్, భాస్కర్, నర్సయ్య, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సింగూరు ప్రాజెక్టు నుంచి తక్షణమే 0.3 టి ఎంసిల నీరు విడుదల చేయాలి: బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్





**మెదక్,ఏప్రిల్ 02(హైద్రాబాద్ ఎస్టేట్):** సింగూరు ప్రాజెక్టు నుంచి తక్షణమే ఘనపూర్ ఆయకట్టకు 0.3టిఎంసి ల నీటిని విడుదల చేయాలని బీజేపీ మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ,బీజేపీ జిల్లా నాయకులు బీకొండ రాములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆయకట్టు రైతులకు 0.3టీఎంసీ నీరు వదిలితే వేల ఎకరాల వరి పంటకు ఊపిరి పోసిన వారవుతారని,లేనిచో మండుతున్న ఎండల మూలంగా కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టిన రైతుల బతుకులు బూడిదయ్యే ప్రమాదముందని దుయ్యబట్టారు.సంవత్సర కాలమంతా నీటితో కళకళలాడే మంజీరా నది ప్రస్తుతం ఎడారిని తలపిస్తోందనీ,గత రెండు నెలలుగా సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువకు నీటి విడుదల లేకపోవడంతో మంజీరా పూర్తిగా ఎండిపోయిందనీ ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో కొల్చారం, టేక్మాల్, పాపన్నపేట మండలాల పరిధిలోని మంజీర నది పరివాహక ప్రాంతాల్లో సాగుచేసిన వేలాది ఎకరాల వరి పంటలు ఎండి పోతున్నాయన్నారు.సింగూరు ప్రాజెక్టు నుంచి ఘనపూర్ ఆనకట్టకు కేవలం 0.3 టీఎంసీ నీరు విడుదల చేస్తే వేల ఎకరాల్లో సాగు చేసిన పంటలు గట్టెక్కే అవకాశం ఉందన్నారు.ఒక్క తడి నీరు అందితే కోట్ల రూపాయల పెట్టుబడులు కాపాడబడతాయని,లేదంటే తీవ్ర నష్టం తప్పదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం మార్చి 23న సింగూరు నుంచి ఘనపూర్‌కు 0.3 టీఎంసీ నీరు విడుదల చేయాలని జీవో జారీ చేసినా ఇప్పటివరకు చుక్క నీరు కూడా దిగువకు రాలేదనీ,దీంతో మంజీరా పరివాహక గ్రామాల రైతులందరి చూపు ఇప్పుడు సింగూరు వైపు చూస్తున్నారన్నారు.లక్షల రూపాయల అప్పులు చేసి సాగుచేసిన పంటలకు ఒక్క తడి నీరు అందితేనే పంట చేతికొస్తుందని రైతులు కంటతడి పెడుతున్నారనీ వెల్లడించారు. ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం,నీటిపారుదల శాఖ అధికారులు మాత్రం తమకు పట్టినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి సింగూరు నుంచి నీరు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ప్రజల మధ్యే పాలన, సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం

**- ఉప్పరిగూడ గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 2:-**రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గ్రామస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రామ సభలను నిర్వహిస్తున్న సందర్భంలో, ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో జరిగిన సభకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల భాగస్వామ్యంతో పాలన కొనసాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు. ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు చేరవేయడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు సమాన న్యాయం జరుగుతుందని చెప్పారు.మునుపటి పాలనలో రాష్ట్రం ఆర్థికంగా నష్టపోయిందని విమర్శిస్తూ, అప్పుల భారాన్ని భరించాల్సిన పరిస్థితుల్లో కూడా ప్రస్తుత ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని వివరించారు. ఆర్థిక పరిమితుల వల్ల కొన్ని పథకాలు ఆలస్యమవుతున్నాయని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు జారీ చేసి, పేదలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. మహిళల కోసం మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అలాగే, ఇంద్రమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదల స్వంత ఇంటి కల నెరవేర్చుతామని హామీ ఇచ్చారు.

రైతులకు ఒకేసారి రుణమాఫీ అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలను సహించబోమని, అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులకు సూచనలు చేస్తూ, ప్రజల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారంలో చురుకుగా పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## గ్రామసభల ద్వారా ప్రజలకు చేరువవుతున్న సంక్షేమ పథకాలు

**- ప్రతి అర్హుడికి సంక్షేమం చేరేలా కట్టుదిట్టమైన చర్యలు, సి.ఎస్.**





**(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 2:-**99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.ఎస్. కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. గ్రామ సభలో ఏర్పాటు చేసిన సంక్షేమ శాఖ, ఉద్యానవన శాఖ, వైద్య ఆరోగ్య శాఖల స్టాళ్లను సి.ఎస్. మరియు కలెక్టర్ సందర్శించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు. రైతు రుణమాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్నబియ్యం పంపిణీ, వైద్య సేవలు తదితర పథకాల లబ్ధిదారుల వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, ప్రతిభావంతులైన విద్యార్థులకు మోటారు వాహనాల అందజేత, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం వంటి కొత్త పథకాలపై అవగాహన కల్పించారు.

వివిధ పథకాల లబ్ధిదారులు గ్రామ సభలో తమ అభిప్రాయాలను తెలియజేస్తూ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను సి.ఎస్. మరియు కలెక్టర్ నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ 2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నది గౌరవ ముఖ్యమంత్రి లక్ష్యమని తెలిపారు. అందరూ ఈ ప్రగతి పాలనలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ గ్యారంటీ పథకాలతో పాటు కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. అన్ని హాస్టళ్లు, పాఠశాలల్లో డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలు పెంచి పేద విద్యార్థులకు మెరుగైన ఆహారం, వసతులు కల్పిస్తున్నామని వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సాధికారత కోసం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లోని సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడమే ఈ గ్రామసభల ముఖ్య ఉద్దేశమని అన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్రామ స్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, వైద్య సదుపాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రైతు భరోసా, గృహ జ్యోతి, మహాలక్ష్మి వంటి పథకాలు ప్రజలకు చేరేలా అధికారులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకాల ప్రయోజనాలను పొందాలని సూచించారు.గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, పిల్లల విద్యపై దృష్టి పెట్టడం, ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు, దివ్యాంగులకు ట్రై సైకిళ్లను లబ్ధిదారులకు సి.ఎస్. అందజేశారు. గ్రామసభ సమీపంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను సి.ఎస్. మరియు కలెక్టర్ కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు శ్రీలత, సురేష్, వనజాత, శ్రీలక్ష్మి, లలితా దేవి, తహసీల్దార్, ఎంపీడీవో, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో ప్రగతి ప్రణాళిక గ్రామసభ సమావేశం



**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్, మహేశ్వరం :** మహేశ్వరం గ్రామ పంచాయతీ కార్యాలయము మహేశ్వరం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతీష్టాత్మకముగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగముగా గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ సమావేశము నిర్వహించడం జరిగింది, ఈ గ్రామ సభ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగముగా గ్రామ పంచాయతీ మహేశ్వరంలోని లబ్దిదారులకు వచ్చే ప్రభుత్వ పథకాలకు సంభందించి, ఉచిత బస్సు, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులకు, రైతు భరోసా, రైతు భీమా, సన్నరకం వడ్లకు బోనస్ వంటి వివిధ పథకాల గురించి గ్రామ ప్రజలకు తెలియపరుచనైనది ఇట్టి సమావేశములో లబ్దిదారులు ఇచ్చిన పిర్యాదులను స్వీకరించడము జరిగినది, అనంతరము గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ మాట్లాడుతూ గ్రామ సభ యందు వచ్చిన ధరఖాస్తులను ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్లి పరిష్కారము అయ్యే విధముగా చర్యలు తీసుకుంటామని తెలుపుతూ ,గ్రామ ములొ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురు కాకుండా మౌలిఖ వసతులు కల్పనకు కృషి చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మెన్ సభావత్ కృష్ణ నాయక్ హాజరై ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము ద్వారా వచ్చే పథకాల గురించి వివరించినారు, అధెవిధముగా మహేశ్వరం గ్రామంలో గుర్రం సావిత్రి యొక్క ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమములో పాల్గొనడము జరిగింది,ఈ కార్యక్రమము లో ఉప సర్పంచ్ జొరల రమేశ్, వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, శివగంగ ఆలయ కమిటీ ఛైర్మన్ అల్లే కుమార్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కర్రొల్ల రాములు , స్వర్ణగంటి సుబాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కాకి ఈశ్వర్ ముదిరాజ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే భిక్షపతి ,బంగరి గల్ల లాజర్, వత్తుల రఘుపతి ,వివిధ శాఖల అధికారులు, పంచాయతి కార్యదర్శి సుజాత ,గ్రామ పంచాయతి సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొనడం జరిగింది,

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# అనాజ్‌పూర్ గ్రామ సభలో పాల్గొన్న చిలుక మధుసూదన్ రెడ్డి

**- ప్రజల మాటే నిర్ణయం, గ్రామ సభలో అభివృద్ధి అజెండా ఖరారు**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 2:-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం క్రమంగా గ్రామ స్థాయిలో ఫలితాలు అందిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మార్గదర్శకత్వంలో అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని అనాజ్‌పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ప్రాంగణంలో గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ప్రజా పాలనలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. గ్రామ ప్రజలు నేరుగా పాలనలో భాగస్వాములు కావడం వల్ల ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా అమలవుతాయని ఆయన పేర్కొన్నారు. సభలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు పరిస్థితులపై సమగ్రంగా చర్చించడంతో పాటు, లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించారు. గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల నుంచి సూచనలు స్వీకరించారు. అలాగే గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కార మార్గాలపై అధికారులతో చర్చించారు. పథకాల అమలులో పారదర్శకతను పెంపొందించేందుకు ప్రజలతో ప్రత్యక్షంగా సంభాషణ జరిపారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీమతి రాచపాక నవనీత మహేష్, ఉప సర్పంచ్ ఏళ్ల నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సూరిబాబు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, యువ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఈ గ్రామ సభ ప్రజలలో అవగాహన పెంచడంతో పాటు, గ్రామ అభివృద్ధికి దోహదపడే విధంగా చురుకైన చర్చలకు వేదికగా నిలిచింది. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా వినడం, వాటికి పరిష్కార మార్గాలను సూచించడం ద్వారా ఈ కార్యక్రమం గ్రామస్థాయిలో మంచి స్పందనను అందుకుంది.

# భవిష్యత్ తెలంగాణకు బలమైన పునాది, ఫ్యూచర్ సిటీ పనులపై సీఎం సమీక్ష



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 2:-తెలంగాణను భవిష్యత్‌కు సిద్ధం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫ్యూచర్ సిటీ పరిధిలో నిర్మాణంలో ఉన్న కీలక భవనాల పురోగతిని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఫ్‌జిణూూ) కార్యాలయ నిర్మాణ స్థలాన్ని సందర్శించిన సీఎం, అక్కడ జరుగుతున్న పనుల నాణ్యత, వేగంపై సమీక్ష నిర్వహించారు. భవన నిర్మాణంతో పాటు ఆ ప్రాంతం మొత్తానికి రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్, లేఅవుట్లను కూడా పరిశీలించి, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూపకల్పన ఉండేలా అధికారులకు సూచనలు చేశారు. అదే విధంగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (ౡూఖ) పరిధిలో నిర్మాణంలో ఉన్న విద్యా భవనాలు, ట్రైనింగ్ సెంటర్ల పనులను కూడా సీఎం పరిశీలించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించే ఈ యూనివర్సిటీ నిర్మాణం వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ పనుల్లో ఆలస్యం చోటు చేసుకోకుండా సమయపాలన పాటించాలన్నదే ముఖ్యమని స్పష్టం చేసిన సీఎం, ప్రతి దశలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఫ్యూచర్ సిటీ రాష్ట్ర అభివృద్ధికి కీలక మైలురాయిగా మారాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

ఈ పర్యటనలో ముఖ్యమంత్రి తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మద్దిరాల లో గ్రామ సభ విజయవంతం




హైదరాబాదు ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిధి) :ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల పరిధిలో గురువారం గ్రామ సభను నిర్వహించారు. ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ రాంపాక నాగరాజు సభకు అధ్యక్షత వహించగా, ప్రత్యేక అధికారిగా ఎం పి ఓ రాజేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ అభివృద్ధికై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి గ్రామ పరిధిలోని ప్రభుత్వ అధికారులు ఆయా శాఖల విధులలో తలెత్తినటువంటి సమస్యలను త్వరతగతిన పూర్తి చేసేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఎంపీ ఓ తెలిపారు. ఈ మేరకు గ్రామంలో పలు సమస్యలపై ప్రజాభిప్రాయాన్ని సేకరించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేయాలని వారు గ్రామ సర్పంచ్ కు సూచించారు. అనంతరం సర్పంచ్ రాంపాక నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలలో జరిగిన అమలులో మద్దిరాల గ్రామంలో అర్హుల వివరాలు వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు, పెన్షన్ విషయమై దరఖాస్తు చేసుకునే వారు చేయవచ్చని పేర్కొన్నారు. పాఠశాలలో త్వరలో ఉచిత విద్యార్థి కిట్టులను అందజేయబోతున్నట్లు కూడా వారు తెలిపారు. విద్యా, వైద్య, ఆరోగ్య, విద్యుత్ కు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని వారు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందజేయడంలో తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ సహకారంతో ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు అందజేయడంలో విశ్రమించేది లేదని ఘంటాపదంగా చెప్పారు. కళ్యాణ లక్ష్మి, రైతు బీమా, నూతన రేషన్ కార్డులు, వివరాలు గ్రామ సభలో ప్రస్తావించారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామి ఉప సర్పంచ్ లింగమ్మ , మరియు పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 18 కోట్లతో చెరువు కట్టకు కొత్త వెలుగు మినీ ట్యాంక్ బండ్‌గా ఇబ్రహీంపట్నం రూపాంతరం

**- పెద్ద చెరువు కట్టకు నూతన శోభ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 2:-ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధిలో కీలక భాగంగా పెద్ద చెరువు కట్టను ఆధునిక సదుపాయాలతో తీర్చిదిద్దే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి స్వయంగా పరిశీలించి పనుల పురోగతిపై అధికారులకు సూచనలు అందించారు. సుమారు 18 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ద్వారా చెరువు కట్టను పూర్తిగా రూపాంతరం చెందేలా ప్రణాళిక రూపొందించారు. స్థానిక ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించడంతో పాటు, ఇబ్రహీంపట్నం గుర్తింపును పెంచేలా మినీ ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చెరువు కట్టపై భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇరు వైపులా సేఫ్టీ రైలింగ్‌లు ఏర్పాటు చేయడం, రాత్రి సమయంలో సౌకర్యంగా ఉండేలా ఆధునిక లైటింగ్ వ్యవస్థను అమలు చేయడం వంటి పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. దీంతో ప్రమాదాలు తగ్గి ప్రజలు సురక్షితంగా సందర్శించేలా మారుతుందని అధికారులు తెలిపారు. అలాగే, కట్ట మైసమ్మ ఆలయాన్ని కూడా ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా, అందంగా తీర్చిదిద్దే పనులు కూడా చేపట్టనున్నారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తరువాత పెద్ద చెరువు కట్ట ఇబ్రహీంపట్నం ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణగా మారి, ప్రజలకు విశ్రాంతి స్థలంగా నిలుస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధించిన అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయ యాత్ర కర్మన్ఘాట్ దేవాలయం నుండి తాడు బంద్ వరకు



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి ఎల్బీనగర్ :విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ వివేకానందనగర్ జిల్లా ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర ఉదయం 9గంటలకు కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి వేలాది మంది యువతీ యువకులు బైక్ ర్యాలీగా బయలుదేరి. ఈ శోభా యాత్ర లో( వి హెచ్ పి) పెద్దలు మాట్లాడుతూ .వీర హనుమాన్ విజయ యాత్రకు ముఖ్య అతిథి విచ్చేసిన శ్రీ శ్రీ శ్రీ స్వామి రామానంద ప్రభు జీ సాయిధామము పీఠాధిపతి ధిపతి ని వేద బ్రాహ్మణులచే మంగళవాద్యములతో పూర్ణ కలశం తో దేవాలయకమిటీ స్వాగతించి పూజ నిర్వహించారు.బైక్ ర్యాలీ నీవుద్దేశించి స్వామి మాట్లాడుతూ ధర్మపరిరక్షణే బజరంగ్దళ్ లక్ష్యంగా ప్రపంచ వ్యాప్తంగా హిందూ సమాజాన్ని సంరక్షించాలనే ఏకైక లక్ష్యంతో ఆవిర్భావించిన సంస్థ అని హనుమాన్ శక్తికి ప్రతి రూపమని అందరు హనుమాన్ చాలీసా పాటించాలని అందువల్ల యువతలో ధైర్యం, శక్తి కలుగు తుందని తెలిపారు. (వి హెచ్ పి)నాయకులు మాట్లాడుతూ ఈ బైక్ ర్యాలీ కోఠి మీదుగా సికింద్రాబాద్ తాడ్ బండ్ హనుమాన్ దేవాలయం వరకు సాగుతుందని తెలియజేశారు.

ఈ విజయయాత్ర లో వేలాదిగా యువత, మహిళలు పాల్గొని హిందు ఐక్యత, ధర్మ స్థాపనే లక్ష్యంగా నేను సైతం అంటూ ముందుకొచ్చి పాల్గొన్నారు .కర్మాన్ఘాట్ హనుమాన్ దేవాలయం నుండి బయలు దేరిన ఈ విజయయాత్రలో బజరంగ్ దళ్, హిందూ వాహిని కార్యకర్తలు భాద్యత వహిస్తూ పని చేశారు. ఈ బైక్ ర్యాలీ లో విశ్వహిందూ పరిషత్ కేంద్ర అధికార ప్రతినిధి డా.రావినూతల శశిధర్వి (వి హెచ్ పి)కేంద్రీయ అధికారి, జిల్లా అధ్యక్షులు టి. పురుషోత్తం , కళ్లెం రాజేందర్ రెడ్డి విభాగ్ కార్యదర్శి, బొడ్ల మల్లికార్జున్ సంస్కార శిక్షణ ప్రాంత ప్రముఖ్, యాదిరెడ్డి,ప్రముఖ హై కోర్టు న్యాయవాది కరుణాసాగర్,గుర్రం జైపాల్ రెడ్డి,సంజయ్ కుమార్ శర్మ సహా కార్యదర్శి,సద్ది సందీప్ రెడ్డి, దశరథ్, రమేష్ రెడ్డి చంపాపేట్ డివిజన్ బీజేపీ నాయకులు.. సుధాకర్,బజరంగ్ దళ్ సంయోజక్ సాయి ప్రసాద్, పలు ప్రజా సంఘాల నాయకులు,హిందూవాహిని, (వి హెచ్ పి)జిల్లా ప్రతినిధులు, పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు. అందరికి ధన్యవాదములు

# భూభారతి పోర్టల్‌తో భూసేవల్లో విప్లవాత్మక మార్పులు: మంత్రి పొంగులేటి

**- ప్రతి భూమికి భూధార్, భూభారతి పోర్టల్ ప్రారంభం**




(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) ఏప్రిల్ 2:-రంగారెడ్డి జిల్లా: రాష్ట్రంలో భూమి సంబంధిత సేవలను సులభతరం చేయడానికి ప్రభుత్వం రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రారంభించారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం విఠాయిపల్లి గ్రామంలో జరిగిన వార్డు సభలో ఈ పోర్టల్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 45 రోజులపాటు పోర్టల్‌ను పరిశీలించి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో ప్రతి జిల్లాలో ఒక మండలంలో అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 70 గ్రామాల్లో పూర్తిస్థాయి భూ సర్వే చేపట్టి, ప్రతి సర్వే నంబర్‌కు భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు.సాదా బైనామా సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, భూమిని సాగు చేస్తున్న వారికి వారి అంగీకారంతోనే పట్టు హక్కులు ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రామాల నుంచి మున్సిపాలిటీలుగా మారిన ప్రాంతాల్లో కూడా ఈ సదుపాయం వర్తింపజేస్తామని వెల్లడించారు.ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ద్వారా ప్రజలు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, స్మార్ట్‌ఫోన్ ద్వారా అన్ని సేవలను పొందవచ్చని మంత్రి పేర్కొన్నారు. భూ వ్యవహారాల్లో పారదర్శకత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం కీలక సంస్కరణలు చేపడుతోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఉన్నతాధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# కల్వకోల్ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం : సర్పంచ్ లక్ష్మమ్మ, రవి






హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ మహేశ్వరం :మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా కల్వకోల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ, రవి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం గ్రామ అభివృద్ధిపై చర్చించడం జరిగింది,గ్రామస్తులు తెలిపిన ప్రతి సమస్యను సర్పంచ్ క్షుణ్ణంగా నోట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన ఊరిని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్ది విధంగా చేస్తానని గ్రామ అభివృద్ధి ప్రతి ఒక్కరూ కలిసి రావాలని, చర్చకు వచ్చిన సమస్యలన్నింటినీ ప్రాధాన్యత క్రమంలో అతి తొందరలోనే పరిష్కరిస్తాం అని త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి అభివృద్ధి పనులు మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటాం అని సర్పంచ్ తెలియజేయడం జరిగింది, అధే విధంగా గ్రామం లో గట్టుపల్లి జంగయ్య ఇందిరమ్మ ఇంటిని సర్పంచ్ చేతుల మీదగా గృహ ప్రవేశం చేసి రిబ్బన్ కట్ చేయడం జరిగింది, ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, ఉప సర్పంచ్ జనార్దన్ గౌడ్, వార్డ్ సభ్యులు, గ్రామ పరిధిలో ఉన్న పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఎస్ హెచ్ జి , సీసీ ఓబీలు, అంగన్వాడి, ఆశ తదితర, గ్రామ పెద్దలు, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది,

# ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో : సర్పంచ్ దేవేందర్ నాయక్



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ , మహేశ్వరం : మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99 రోజు కార్యక్రమంలో గంగారం గ్రామం లో సమావేశం ఏర్పా టుచేసిన ప్రభుత్వం ఎన్నో పథకాలు మొదలు పెట్టినవి అమలు పరుస్తుంది గత 25 రోజుల గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమం అభివృద్ధి పనులు పాలకవర్గ సభ్యులందరికీ సహకారంతో ఏర్పాటు చేయడం జరిగింది, ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన రెండు సంవత్సరాల మూడు నెలలు పూర్తయిన సందర్భంగా ఆర్థిక సేవలను వివిధ కార్యక్రమాలు ప్రారంభించిన మార్చ్ 6 నుండి ఇప్పటివరకు ఇందిరమ్మ ఇల్లు గాని ఉచిత బస్సు సౌకర్యం గాని సబ్సిడీ 500 గ్యాస్ కానీ 200 యూనిట్ వరకు ఉచిత కరెంటు గాని ఆరోగ్యశ్రీ గాని రేషన్ కార్డు గాని సన్న బియ్యం, మహిళా సాధకారంగా వంటి పథకాలను ఈరోజు ఇందిరమ్మ గృహప్రవేశం 5 ప్రారంభించడం జరిగింది. ఈ సమావేశానికి పాల్గొన్నవారు గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉపసర్పంచ్ మహేందర్, ఎం పాండు నాయక్, ఏం రవినాయక్, ఎం మోహన్ నాయక్, పద్మాదేవ, ఎం ధర్మ,ఎం భాస్కర్, శాంతి, శారద, మనమ్మ,దర్జీ సేల గ్రామ సెక్రెటరీ నవీన్ యాదవ్, శ్రీను, కే రాజు, తదితరులు పాల్గొన్నారు,

# ప్రజలందరికీ శ్రీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్, ప్రతినిధి యల్ బి నగర్ :అసమాన భక్తి, అపార బలం, నిస్వార్థ సేవకు ప్రతీక అయిన ఆంజనేయ స్వామి ఆశీస్సులు మన అందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకు ంటున్నాను. ఈ పవిత్రమైన హనుమాన్ జయంతి సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు, ఆనందం, శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిస్తున్నాను ఇట్టి కార్యక్రమం లో ప్రసిద్ధి హాస్పిటల్ అధినేత, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మెడికల్ ఆర్గనైజర్ జుకూరు రాజు తెలిపినారు

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# పెరిక బిడ్డలందరికీ బహిరంగ ఆహ్వానం

- ఏప్రిల్ 8న హైదరాబాద్ లో అతి కీలకమైన సమావేశం
- పెరిక కుల ఆత్మగౌరవ భవనం గురించి విస్తృత చర్చ
- సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారమే ముందడుగు

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి, ఖైరతాబాద్ :** ప్రియమైన పెరిక బిడ్డలందరికీ హృదయ పూర్వక నమస్కాం ˆమలు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మి ంచుకోవడానికి తెలంగాణ పెరిక కుల సంఘం (రిజిష్టర్ నెంబరు 766/2014) పేరిట కోకాపేటలో అత్యంత విలువైన రెండు ఎకరాల స్థలం కేటాయించిన విషయం మనందరికీ తెలిసిందే. అట్టి స్థలంలో పెరిక కుల ఆత్మగౌరవ భవనాన్ని కుల పెద్దల నుంచి విరాళాలు సేకరించి, తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సం ఘం ఆధ్వర్యంలో నిర్మించుకోవాలని 2023 ఏప్రిల్ 7న నాగోల్ లోని జూబిలీపార్కులో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో నిర్ణయి ంచుకున్నాం. పెరిక కుల సంఘం తన భవనాన్ని తానే నిర్మిం చుకుంటుందని బిసి సంక్షేమ శాఖ కమిషనర్ గారికి మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి 2023 ఆగస్టు 7 న లేఖ అందివ్వడం జరిగింది. 2023 ఆగస్టు 27 న రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు, అధికారులు, పెరిక కుల పెద్దలు, రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన వేలాది మంది పెరిక బిడ్డల సమక్షంలో కోకాపేటలో పెరిక కుల ఆత్మగౌరవ భవనం నిర్మాణానికి అత్యంత వైభవంగా శంకుస్థాపన చేసుకున్నాం. నాటి నుంచి నేటి వరకు రాష్ట్ర పెరిక కుల బాధ్యులంతా విశ్రమించకుండా, ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం శ్రమిస్తున్న సంగతి కూడా మన కళ్ల ముందు సజీవంగా కనిపిస్తున్న వాస్తవం.

రాష్ట్రంలోని అనేక మంది పెరిక కుల పెద్దలు ఎంతో ఉదారత ప్రదర్శించి, లక్షలాది రూపాయల విరాళాలు అందిస్తున్నారు. మంచి మనసు, దానగుణం కలిగిన గొప్ప మనుషులు మన కులంలో ఉండడం మనకు లభించిన అపూర్వ వరం. దాతలు కేవలం డబ్బులు ఇవ్వడంతో పాటు, పని చేస్తున్న వారికి ఎంతో ప్రోత్సాహాన్ని, స్ఫూర్తిని అందిస్తున్నారు. ఇలా దాతలు అందించిన విరాళాలతోనే పెరిక కుల ఆత్మగౌరవ భవనం అద్భుతంగా నిర్మితమవుతున్నది. రాష్ట్రంలో మరే కులానికి సాధ్యం కాని రీతిలో మనం ఇప్పటికే నాలుగు స్లాబుల నిర్మాణం పూర్తి చేసుకుని, అన్ని బిసి కులాలకు ఆదర్శంగా నిలవడం మనందరికీ గర్వకారణం. మే మొదటి వారంలో ఐదో స్లాబు వేయడానికి రంగం సిద్ధం అయింది. మొదటి దశలో ఏడు అంతస్తుల భవనం నిర్మించడానికి కంకణ బద్దులం అయినామనే విషయాన్ని మీకు మరోసారి తెలియ చేస్తున్నాము. సహృదయులైన దాతల సహకారంతోనే ఇప్పటి వరకు భవన నిర్మాణం జరుగుతున్నది. ప్రభుత్వం నుంచి నిధులు తెప్పించడానికి నిర్విరామ ప్రయత్నాలు సాగుతున్నాయి. ప్రభుత్వ నిధుల సంగతెలా ఉన్నప్పటికీ, పెరికకుల బిడ్డల సంపూర్ణ సహ కారంతో భవన నిర్మాణం పూర్తి చేసి, మన కుల కార్యదక్షతను, మన కుల సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటాలన్నది మనందరి దృఢ సంకల్పం.ఇప్పటి వరకు జరిగిన నిర్మాణ పనులను సమీక్షించడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులకు సంబంధించి తగిన నిర్ణయాలు తీసుకోవడానికి 2026 ఏప్రిల్ 8న మధ్యాహ్నం 3 గంటలకు ఖైతరాబాద్ పెరిక హాస్టల్ సమావేశ మందిరంలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో ఇప్పటి వరకు జరిగిన పనులను సమీక్షించడం జరుగుతుంది. ఇప్పటి వరకు ఎన్ని విరాళాలు వచ్చాయి? ఎంత ఖర్చు జరిగింది? ఏ పనులకు ఎంత వ్యయం చేయడం జరిగింది? భవిష్యత్తులో ఇంకా చేయాల్సిన పనులు ఏమిటి? వాటికి ఎంత ఖర్చు అవుతుంది? ఆ నిధులు సమీకరించడం ఎలా? జిల్లాల వారీగా నిధుల సమీకరణకు ఎలాంటి వ్యూహం అనుసరించాలి? అనే విషయాలపై ఈ సమావేశంలో విస్తృత చర్చ జరుగుతుంది. నిధుల సమీకరణ, భవన నిర్మాణానికి సంబంధించి రాబోయే రెండేళ్లకు రోడ్ మ్యాపును కూడా ఈ సమావేశంలోనే ఖరారు చేయడం జరుగుతుంది. ఆత్మగౌరవ భవన నిర్మాణం, నిర్వహణ కోసం శాశ్వత ప్రాతిపదికన ట్రస్టు ఏర్పాటు చేసుకోవాలనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు (మెమో నం.బి/4235) అమలు చేయాల్సిన అవసరం ఉంది. అదొక్కటే కాకుండా, పెరిక కుల ఆత్మగౌరవ భవనానికి విరాళం ఇచ్చిన దాతలకు ఆదాయపన్ను మినహాయింపు లభించాలంటే కూడా తప్పకుండా ఛారిటబుల్ ట్రస్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణంలో భాగస్వాములైన వారందరినీ కలుపుకుని, పెరిక కులస్తుల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్న పెద్దలందరి సలహా, సూచనలతో ట్రస్టు ఏర్పాటుకు సంబంధించిన విధి విధానాల రూపకల్పన చేయాలని నిర్ణయించాము. ఈ సమావేశంలో ప్రతీ ఒక్కరి అభిప్రాయాలు తీసుకుని, అందరి ఆమోదంతోనే పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణం విషయంలో ముందడుగు వేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర నాయకత్వం ఉన్నదనే విషయం మీకు తెలియ పరుస్తున్నాము. కాబట్టి ఈ సమావేశాన్ని అత్యంత ముఖ్యమైన సమావేశంగా భావించి పెరిక కుల సంఘం, దాని అనుబంధ సంఘాల బాధ్యులంతా తప్పక రావాలని ఆహ్వానిస్తున్నాము. ముఖ్యంగా భవన నిర్మాణానికి విరాళం ఇచ్చిన దాతల అభిప్రాయాలు చాలా విలువైనవిగా, కీలకమైనవిగా భావిస్తున్నాం. కాబట్టి దాతలంతా ఈ సమావేశానికి హాజరై, తమ విలువైన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాం. కేవలం పదవులు, బాధ్యతల్లో ఉన్న వారు మాత్రమే కాకుండా భవన నిర్మాణంలో, నిర్వహణలో పాలు పంచుకోవాలనే ఆసక్తి కలిగిన వారు, కుల శ్రేయస్సు పట్ల శ్రద్ధ కలిగిన వారంతా ఈ సమావేశానికి హాజరు కావాలని సవియంగా కోరుతున్నాము. తెలంగాణ పెరిక సంఘం (766/2014) ఎంతో బాధ్యతతో, విశాల దృక్పథంతో, సంకల్పశుద్ధితో ఈ సమావేశం ఏర్పాటు చేసిందనే విషయాన్ని మరోసారి మీకు విన్నవిస్తున్నాము. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారమే పెరికకుల ఆత్మగౌరవ భవనం విషయంలో ముందుకు పోవడం జరుగుతుందనే విషయాన్ని కూడా తెలియ చేస్తున్నాము.

రాష్ట్రంలోని ప్రతీ పెరిక బిడ్డ ఈ సందేశాన్నే ఆహ్వానంగా మన్నించి, తమ విలువైన సమయం కేటాయించి, సమావేశానికి హాజరు కావాలని తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘము అధ్యక్షులు గటిక విజయ్ కుమార్ గారు కోరుతున్నారు

# బజరంగ్ సేన ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జన్మోత్సవ వేడుకలు




**హైదరాబాద్, ఏప్రిల్ 02:** హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ వ్యాయామశాల వద్ద ఆధ్యాత్మిక వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో బజరంగ్ సేన సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ఘనంగా మహా హారతి, అర్చనను నిర్వహించారు. శక్తి, ధైర్యం, శ్రేయస్సు కోరుతూ హనుమంతుని ఆశీర్వాదం కోరుతూ ప్రార్థనలు చేశారు. హారతి అనంతరం, సేవా స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ అన్నదానం కార్యక్రమం చేశారు.

భక్తులకు పులిహోర, తీపి అన్నం, పెరుగు అన్నం, ఓఆర్ఎస్ టెట్రా ప్యాక్‌లు, ఇతర అల్పాహారాలు అందించారు. కార్యక్రమంలో ప్రభు బిరదార్, రాఘవ, గుణేష్, రాహుల్, కొండారెడ్డి, సోను రామేశ్వర్ మిశ్రా, వీరేందర్ అవస్థి తదితరులు పాల్గొన్నారు.


# సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 02:** హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం రాజేంద్రనగర్ లో స్థానిక ప్రజలు, భక్తులుసామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు.
ఉదయం 60ఏళ్ల ( ఆరు దశాబ్దాల) పురాతన పంచముఖి హనుమాన్ చిత్రపటంతో భారీ ర్యాలీ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏడు మండలాలు, లోయర్ సీలేరును ఆంధ్రాలో కలిపి తెలంగాణ గొంతు కోసింది బీజేపీనే

**హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి :** దాచేపల్లి రవి తెలంగాణ రిపోర్టర్స్ ఇంచార్జి కాళేశ్వరంతో ఆయకట్టు పెరిగిందని కేంద్రమే సర్వేలో చెబితే కిషన్ రెడ్డికి కనిపించడం లేదా
కేంద్ర మంత్రి గడ్కరీ కాళేశ్వరాన్ని మెచ్చుకుంటే.. కిషన్ రెడ్డి మాత్రం అక్కసుతో బురద జల్లుతున్నారు.పార్లమెంట్లో పచ్చి అబద్ధాలు ఆడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన కిషన్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలి.కందుకూరు మండలం సార్లరావులపల్లిలో శ్రీ స్వయంభు పెద్దమ్మతల్లి జాతర, రాజశ్యామల హోమం కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ వేడ ˇకలకు మాజీ మంత్రులు హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి మ ుఖ్య అతిథులుగా హాజరయ్యారు. అక్కడికి చేరుకున్న వారికి ఆలయ నిర్వాహకులు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారు.మహేశ్వరం మెడికల్ కాలేజీని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసిందిమహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో గతంలో కేసీఆర్ గారు ఇక్కడ మెడికల్ కాలేజీని మంజూరు చేశారు.ఈ కాలేజీ మరియు 250 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం సుమారు రూ. 150 కోట్లు మంజూరు చేయడంతో పాటు, స్థలాన్ని కేటాయించి జీవో కూడా ఇచ్చాం. టెండర్ల ప్రక్రియ కూడా పూర్తం ుంది.కానీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కక్షపూరితంగా మహేశ్వరం మెడికల్ కాలేజీని రద్దు చేసి ఈ ప్రాంత ప్రజలకు తీవ్ర అన్యాయం చేసింది.ఎల్బీనగర్ లో కేసీఆర్ గారు మంజూరు చేసిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెడికల్ కాలేజీని పెట్టి, అక్కడి ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందకుండా, ఇక్కడ మహేశ్వరం ప్రజలకు మెడికల్ కాలేజీ లేకుండా చేసింది.ఈ హైవే మీద పెద్ద ఆసుపత్రి ఉంటే



చుట్టుపక్కల 10 మండలాల ప్రజలకు ఎమర్జెన్సీ వైద్య సేవలు అందేవి. తక్షణమే ఇక్కడ 250 పడకల ఆసుపత్రిని నిర్మిం చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఫార్మాసిటీ వస్తే ఈ ప్రాంతంలో వేలాది మంది యువతకు ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నాడు కేసీఆర్ గారు భూసేకరణ చేశారు.ఎన్నికల ముందు ఫార్మాసిటీని రద్దు చేసి, ఆ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు..ఇప్పుడు ఆ భూములను ఫ్యూచర్ సిటీ పేరుతో తమ అనుయాయులకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నారు.ఏ ఉద్దేశం కోసం భూసేకరణ చేశారో, ఆ ఫార్మాసిటీనే ఇక్కడ పెట్టాలి. లేదంటే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలి.రైతుల భూములతో కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డగోలు వ్యాపారం చేస్తే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదు, అవసరమైతే న్యాయపోరాటం చేస్తాం.పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గారు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ ఏర్పడ్డాక, బీజేపీ అధికారంలోకి వచ్చాకే ఆర్డినెన్స్ ద్వారా తెలంగాణలోని ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపారు.లోయర్ సీలేరు పవర్ ప్రాజెక్టును కూడా తెలంగాణకు కాకుండా చేసింది బీజేపీ ప్రభుత్వమే. ఆనాటి యూపీఏ ప్రభుత్వం విభజన చట్టంలో ఈ విషయాన్ని పెట్టిందని కిషన్ రెడ్డి గారు పూర్తిగా అవగాహన లేకుండా, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడుత ˆన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కిషన్ రెడ్డికి అవగాహన లేదు. కాళేశ్వరం నీళ్లతోనే నేడు లక్షల ఎకరాల్లో పంటలు పండు తున్నాయి.కాళేశ్వరం వల్ల తెలంగాణలో ఆయకట్టు పెరిగిందని సాక్షాత్తూ మీ కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్లో సోషియో ఎకనామిక్ సర్వే నివేదిక పెట్టింది కదా.కిషన్ రెడ్డి గారికి ఆ సర్వే కనిపించడం లేదా?కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారే స్వయంగా కాళేశ్వరాన్ని మెచ్చుకున్నారు కదా.. గడ్కరీ మెచ్చుకున్నది నిజమా? మీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదిక నిజమా? లేక కిషన్ రెడ్డి గారు మాట్లాడే అబద్ధాలు నిజమా?కాళేశ్వరం కూలిపోతే, మల్లన్న సాగర్ నుంచి 20 టీఎంసీల నీళ్లను హైదరాబాద్ కు ఎలా తెస్తానని రేవంత్ రెడ్డి చెబుతున్నారు..కూలిపోతే గంధమల్ల ప్రాజెక్టుకు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయి.. కాళేశ్వరం నీళ్లు వాడుకుంటూనే, బీఆర్ఎస్ కట్టింది కాబట్టి దానిపై రేవంత్ రెడ్డి, కిషన్ రెడ్డి ఇద్దరూ కలిసి బురద జల్లుతున్నారు..ఇప్పటికైనా కిషన్ రెడ్డి గారు అబద్ధాలు ఆపాలి. పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

# రూ 3వేల కోట్లు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి
## గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్



**చిలకలూరిపేట :** కూటమి ప్రభుత్వం పేదలకు వైద్యానికి దూరం చేసే కుట్ర చేస్తుందనేది చాలా స్పష్టంగా అర్థం అవుతుంది. ఎన్టీఆర్ వైద్య సేవల బకాయిలు 3వేల కోట్లు ఉన్నాయని గత సంవత్సరం డిసెంబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ (ఆశా) ప్రభుత్వానికి తెలియాజేస్తే పట్టించుకోలేదంటే పేదలకు వైద్యం దూరం చేయడం కదా అని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు.బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 2,300 వందల ఆసుపత్రిలో వైద్య సేవలు నిలిపివేశరాని పేద ,బడుగు బలహీన వర్గాల ప్రజలు
వైద్యం చేయించుకోవాలంటే ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. పేదల ఆరోగ్యం పై భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం ఈ విధంగా చేయడం పాలకుల ఆలోచనలకు పరాకాష్టంగా ఉందన్నారు. పెండింగ్ బిల్లులో జాప్యం లేకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేదల ఆరోగ్యాలతో చెలగాటం ఆడకుండా ప్రభుత్వం స్పందించి, బకాయిలు చెల్లించి పేదల ఆరోగ్యాలకు భరోసాగా నిలవాలన్నారు.

# వారానికి 150 నిమిషాలపాటు వ్యాయామం చేసినా చాలు.. ఎన్నో లాభాలు..

ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవడానికి ఎంత వ్యాయామం అవసరమో అందరికీ తెలిసిందే. కానీ వ్యాయామం చేయడానికి సరైన సమయం దొరకక చాలా మంది ఇబ్బందిపడుతూ ఉంటారు. అయితే తాజా పరిశోధనలు ఒక సులభమైన సమాధానాన్ని సూచిస్తున్నాయి. వారానికి సుమారు 150 నిమిషాల వ్యాయామం సరిపోతుందని పరిశోధకులు తెలియజేస్తున్నారు. అమెరికన్ మెడికల్ అసోసియేషన్ ప్రస్తావించిన అధ్యయనం ప్రకారం ఈ స్థాయిలో శారీరక చురుకుదనం పాటించడం వల్ల ముందస్తు మరణ ప్రమాదం గణనీయంగా తగ్గి ఆయుష్షు పెరుగుతుంది. ముఖ్యంగా గుండె ఆరోగ్యం, మొత్తం జీవన నాణ్యత మెరుగుపడుతుందని పరిశోధకులు పేర్కొన్నారు. తీవ్రమైన వ్యాయామాలు లేదా ప్రతిరోజూ జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదని స్పష్టమవుతోంది. స్థిరంగా, మితమైన స్థాయిలో కదలికలు కొనసాగించడం ద్వారా కూడా ఆరోగ్యంపై మంచి ప్రభావం ఉంటుంది.వారంలో 5 రోజులు.. రోజుకు 30 నిమిషాలు..ఆరోగ్య నిపుణులు సాధారణంగా వారానికి 150 నిమిషాల మితమైన వ్యాయామాన్ని సిఫార్సు చేస్తున్నారు. అంటే రోజుకు సుమారు 30 నిమిషాలు, వారంలో 5 రోజులు వ్యాయామం చేయడం. వేగంగా నడక, సైక్లింగ్, ఈత లేదా నృత్యం వంటి కార్యకలాపాలు ఈ కోవలోకి వస్తాయి. ఈ అధ్యయనం వివిధ స్థాయిల వ్యాయామం, మరణ ప్రమాదం మధ్య ఉన్న సంబంధాన్ని విశ్లేషించింది. నిరంతరంగా శారీరక చురుకుదనం పాటించే వారికి అన్ని కారణాల వల్ల వచ్చే మరణ ప్రమాదం, ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు గణనీయంగా తగ్గినట్లు కనుగొన్నారు. అదనంగా 150 నిమిషాల కంటే ఎక్కువగా వ్యాయామం చేసే వారికి మరిన్ని లాభాలు ఉంటాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. వారానికి 300 నుంచి 600 నిమిషాల వరకు



వ్యాయామం చేసిన వారు మొత్తం మరణ ప్రమాదాన్ని 26 నుండి 31 శాతం వరకు తగ్గించుకున్నట్లు గుర్తించారు. అదే విధంగా పరుగులు, వేగంగా సైక్లింగ్ లేదా కఠిన క్రీడలు వంటి తీవ్ర వ్యాయామాలు కూడా గుండె సంబంధిత మరణాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.తగ్గనున్న ముందస్తు మరణ ప్రమాదం..వ్యాయామం శరీరంపై అనేక విధాలుగా ప్రభావం చూపుతుంది. ఇది గుండె పనితీరును మెరుగుపరచడం, కండరాలను బలపరచడం, రక్తపోటు, రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, స్థూల కాయం వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. అంతేకాకుండా వ్యాయామం మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గించి, మూడ్‌ను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, వ్యాయామం ప్రారంభించడానికి ఎప్పుడూ ఆలస్యం కాదు. మధ్య వయస్సులో లేదా తర్వాత ప్రారంభించినప్పటికీ శారీరక చురుకుదనం పెంచడం ద్వారా ముందస్తు మరణ ప్రమాదాన్ని 20 నుంచి 25 శాతం వరకు తగ్గించుకోవచ్చునని నిపుణులు తెలియజేస్తున్నారు.ఇలా చేసినా ఉపయోగమే..150 నిమిషాల లక్ష్యాన్ని చేరుకోలేని వారికీ మంచి వార్తే ఉంది. చిన్నచిన్న మార్పులు కూడా ప్రయోజనకరమే. రోజువారీ జీవితంలో ఎక్కువగా నడవడం, మెట్లు ఎక్కడం, మధ్య మధ్యలో చిన్న వ్యాయామ విరామాలు తీసుకోవడం వంటి అలవాట్లు క్రమంగా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వారానికి సుమారు 150 నిమిషాల మితమైన వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, ఆయుష్షును పెంచుకోవచ్చు. ఇంకా ఎక్కువగా వ్యాయామం చేయగలిగితే లాభాలు మరింత పెరుగుతాయి. అయితే ముఖ్యమైన విషయం ఏమిటంటే చిన్నగా ప్రారంభించి, నిరంతరంగా కొనసాగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

